# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆరోగ్య కార్యక్రమాలు

## 99 రోజుల ఆరోగ్య కార్యక్రమాల ప్రణాళిక సిద్ధం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని డాక్టర్ బి రాజశ్రీ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 99 రోజుల ఆరోగ్య కార్యక్రమాల ప్రణాళికను సిద్ధం చేశారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలిపారు. గురువారం తన ఛాంబర్ లో జిల్లా ఉప వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళికలో భాగంగా మాతా శిశు మరణాలతో పాటు నెలలోపు శిశువుల మరణాల సంఖ్యను తగ్గించాలన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులైన, గుండె సంబంధిత వ్యాధులు, మధు మేహం, ఛాతి వైద్య నిపుణులు, క్యాన్సర్ రోగుల కోసం అంకా లజిస్ట్, కంటి వైద్య నిపుణులు, చర్మ వ్యాధి నిపుణులు, మానసిక వ్యాధి నిపుణులు తో పాటు స్త్రీ వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్ వైద్య సేవలు అందించబడతాయని అన్నారు. ఈ స్పెషాలిటీ వైద్య నిపుణులు జిల్లాలోని 38 ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు ఉచిత వైద్య ఆరోగ్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. సర్వైకల్ క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్తలో భాగంగా 14 సంవత్సరాల వయస్సు కిశోర బాలికలకు హెచ్ పీవీ టీకాలను మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో ప్రారంభించబడుతుందన్నారు. జిల్లాలో 30 సంవత్సరాలు పైబడిన అందరికీ జీవన శైలి వ్యాధులైన గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ముందస్తుగా నిర్వహిస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ సర్వీసెస్ నియమ నిబంధనలకు అనుగుణంగా లోటుపాట్లను సవరించుకుంటూ, అనుభవంతో కూడిన నాణ్యమైన వైద్య ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మరమ్మతులు, పనికిరాని చెత్త నివారణ చర్యలను చేపట్టాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఆరోగ్య కేంద్రాల స్థిర, చర ఆస్తుల నిర్వహణ చేపట్టాలన్నారు. ముఖ్యంగా నూతనంగా నిర్మించబోయే ఆరోగ్య కేంద్రం కోసం అవసరమైన ల్యాండ్ ను గుర్తించాలన్నారు. మానసిక ఒత్తిడి అనేక రుగ్మతలకు, వ్యాధులకు కారణం అవుతున్నందున ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడినీ వివిధ జీవనశైలి మార్పులతో తగ్గించుకోవాలన్నారు. అదే విధంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ద్వారా అందిస్తున్న ఆరోగ్య సేవలను ఆన్లైన్లో నమోదు చేసి డిజిటల్ రిపోర్టింగ్ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈ 99 రోజుల కార్యక్రమాల్లో ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్య వారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా 6న ఆహార పదార్థాల నాణ్యత, సరియైన పోషకాహారాన్ని తీసుకునేలా ఈట్ రైట్ పై అవగాహన కలిగించడం, ఏప్రిల్ 7 న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన వైద్యులకు వైద్య సిబ్బందికి బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందన్నారు.



ఏప్రిల్ 8న హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన, నిర్ధారణ పరీక్షల శిబిరాలని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 9న మహిళలు, తల్లుల సంరక్షణపై కార్యక్రమాలు, ఏప్రిల్ 10న హోమియోపతి, ఆయుష్ వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 11 న ఔషధ నియంత్రణ, రెగ్యులేటరీనీ బలోపేతం చేయడం పై కార్యక్రమం ఉంటుందన్నారు. హెచ్ పీవీ టీకాల పంపిణీ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం, ఆరోగ్య సేవలు అన్నింటిని డిజిటల్ రిపోర్టింగ్ చేయడం, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులోని మహిళలందరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. అలాగే మానసిక ఒత్తిడిలో ఉంటూ పరీక్షలు అంటే భయపడుతూ ఇతర మానసిక సమస్యలతో బాధపడే విద్యార్థులు యువకులు, అందరినీ దృష్టిలో ఉంచుకొని మానసిక నిపుణుల ద్వారా ఉచిత కౌన్సిలింగ్ కొరకు టెలి మానస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ముఖ్యంగా విద్యార్థులకు ఎటువంటి మానసిక సమస్యలున్న 14416 అనే టోల్ ఫ్రీ నెంబర్ ని సంప్రదించి ఉచిత కౌన్సిలింగ్ పొందవచ్చని అన్నారు. ఈ టెలి మానస్ స్టిక్కర్లను జిల్లాలోని అన్ని పాఠశాలల్లో, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఆరోగ్య ఉప కేంద్రాల్లో అతికించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, పాలనాధికారి సుమంత్ కుమార్, ఉపవైద్యాధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ సమత, డాక్టర్ అశ్విని, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్వేత, డాక్టర్ వెంకన్న, డాక్టర్ సుప్రియ డాక్టర్ వెంకటేష్, డాక్టర్ శిఖరా, డాక్టర్ దివ్య, డాక్టర్ చైతన్య, డాక్టర్ అవంతి, డాక్టర్ రాకేష్, డాక్టర్ శ్రావ్య, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, డిపిఓ విశాల, డిడిఎంలు నారాయణ, పృధ్వీ, క్వాలిటీ మేనేజర్ రాము, పీఎంఓ రూప, ఫార్మసీ అధికారి నారాయణ, ఎన్ హెచ్ ఎం అకౌంట్స్ అధికారి సందీప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సెక్స్ వృత్తిని ఈ తరంతో వదిలిపోవాలి

## భవిష్యత్తు తరాలకు పునరావృతం కాకుండా చూడాలి

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :సెక్స్ వృత్తిని తప్పని పరిస్థితుల్లో ఎంచుకున్నా ఈ తరంతో వదిలి భవిష్యత్తు తరాలకు పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, జిల్లా సంక్షేమ అధికారిని డి. పద్మ అనిల్ తెలిపారు. నిజామా బాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో గల స్నేహ సొసైటీ పర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, జిల్లా సంక్షే మ అధికారి డి పద్మ ముఖ్య అతిథు లుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తప్పని పరిస్థితుల్లో ఈ వృత్తిని ఎంచుకొని తమ కుటుం బాన్ని పోషించుకోవడం జరుగు తుందని తెలిపారు. కానీ ఇదే వృత్తిపై ఆధారపడి జీవనం పూర్తిగా కొనసాగించరాదని సూచించారు. ఈ వృత్తి మీ తరం వరకే ఆగిపో వాలని తెలిపారు. తమ పిల్లలు కూడా ఈ వృత్తిని ఎంచుకొని వారి బంగారు భవిష్యత్తును పాడుచేసుకో కుండా చూసే బాధ్యత తల్లిదండ్రు లుగా మీపై ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అలాగే సెక్స్ వర్కర్లకు ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయ న్నారు. మీ హక్కుల కోసం పోలీస్ శాఖ, షీ టీమ్ అందుబాటులో ఉందని తెలిపారు. తమ వద్దకు



వచ్చే వారు డ్రగ్స్, గంజాయి, ఇతం్రతా మత్తు పదార్థాలు వాడి రావడం జరుగుతుందని, అటువంటి సమ యంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో కొంతమంది తమ వద్దకు వచ్చే వారి పట్ల దౌర్జ న్యాలకి పాల్పడుతూ ఉండడం జరుగుతుందని అలాంటి దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో స్నేహ టీ ఐ ప్రాజెక్ట్ డైరె క్టర్ ఎస్ సిద్దయ్య, జిల్లా వయోజన విద్య సహాయ సంచాలకులు ఏ పు రుషోత్తం, మానసిక వైద్య నిపుణు లు డాక్టర్ ఏ. వికాస్, డిపిఎం సుధాకర్, సీపిఓ మొయిజ్ అహ్మద్, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేషన్ భాను ప్రియ, స్నేహ సొసైటీ గవర్నింగ్ బాడీ సభ్యులు తాటి వీరేశం గుప్తా, ప్రాజెక్ట్ ఆఫీసర్ వయోజన విద్య వెంకటేశ్వరరావు తదితరులు స్నేహ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ శివ, ఎస్ ఎస్ కె మేనేజర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశేష సేవలు అందించిన సిబ్బంది ని, పీర్ ఎడ్యుకేటర్లను, ఆఫీస్ సిబ్బందిని, మహిళా సెక్స్ వర్కర్లను సన్మానించారు.




## ప్రకృతి వ్యవసాయానికి పూర్తి సహకారం

### సర్పంచ్ దిగడం విజయ్ కుమార్



మోర్తాడ్, బతుకమ్మ :శెట్ పల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించేందుకు గ్రామపంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని సర్పంచ్ దిగడం విజయకుమార్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, జీవామృతం, బీజామృతం తయారీ విధానం, మల్చింగ్ పద్ధతులు, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే మార్గాలు, నేల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతులను అనుసరించడం మంచిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## నేడు బిజెపి కౌన్సిలర్లు కార్పొరేటర్లకు ఆత్మీయ అభినందన సభ

### హాజరుకానున్న ఎంపీలు ఈటెల, అరవింద్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా గెలుపొందిన బిజెపి కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు శుక్రవారం నగరంలోని మాధవ్ నగర్ లోని కమ్మ సంఘంలో ఆత్మీయ అభినందన సభను ఏర్పాటు చేసినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పార్లమెంట్ స్థాయి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ --మల్కా జిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారా యణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రభారి కాంతారావు, నియోజకవర్గం నాయకులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా పదాధికా రులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, వివిధ మోర్చాల జిల్లా పదాధికారులు, బిజెపి మండల అధ్యక్షులు, మండల పదాధికరులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అందరూ సకాలంలో, పెద్ద ఎత్తున తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## భారత్‌లో పెరిగిపోతున్న బాల ఊబకాయులు

### అమెరికాను దాటి రెండో స్థానానికి

### 5-9 మధ్య వయస్కుల్లో 1.4 కోట్ల మందికి ఊబకాయం : ప్రపంచ ఒబేసిటీ అట్లాస్ నివేదిక



న్యూఢిల్లీ, మార్చి 4: మన దేశంలో ఊబకాయులైన చిన్నారుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా బాల ఊబకాయులు లేదా అధిక బరువు ఉన్న దేశాల్లో అమెరికాను వెనక్కి నెట్టి మనవాళ్లు రెండో స్థానంలో నిలిచారు. మొదటి స్థానంలో చైనా బాలలు ఉన్నారు. 5-9 ఏళ్ల మధ్య వయసున్న బాలలు 1.49 కోట్ల మంది, 10-19 ఏళ్ల మధ్య వయస్కులు 2.6 కోట్ల మంది ఊబకాయులు లేదా అధిక బరువు ఉన్నారని ప్రపంచ ఒబేసిటీ అట్లాస్-2026 తాజాగా వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా 5-19 ఏళ్ల మధ్య వయస్సున్న పిల్లల్లోని ప్రతి ఐదుగురిలో ఒకరు (20.7శాతం) ఊబకాయం లేదా అధిక బరువుతో ఉన్నారని తెలిపింది. 2010 నుంచి చూస్తే ఇది 14.6 శాతం పెరిగిందని చెప్పింది. 2025లో భారత్‌లో అధిక బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) ఉన్న వారు 4.1 కోట్ల వరకు ఉండొచ్చని పరిశోధకులు అంచనా వేశారు. చైనా విషయానికి వస్తే అధిక బీఎంఐ ఉన్న పిల్లలు 6.2 కోట్లు, ఊబకాయులు 3.3 కోట్ల మంది ఉన్నారు. అధిక బీఎంఐతో 2.7 కోట్ల మంది, ఊబకాయులు 1.3 కోట్ల మంది పిల్లలతో అమెరికా మూడో స్థానంలో ఉంది. "అధిక బరువు, ఊబకాయం ఉన్న పిల్లల సంఖ్య భారత్‌లో వేగంగా పెరుగుతోంది. అది ఏటా 5 శాతంగా ఉంటోంది. అది ఆందోళన కలిగించే అంశం. ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం ఈ పరిస్థితికి కారణం" అని ప్రపంచ ఒబేసిటీ ఫెడరేషన్ సీఈవో జొహన్నా రాల్స్‌టన్ అన్నారు. .